ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

పీయూ వీసీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఒప్పంద అధ్యాపకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 28: పాలమూరు యూనివర్సిటీలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు కోరారు. సోమవారం పీయూ పరిపాలన భవనంలోని వీసీ చాంబర్‌లో వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు వీసీని శాలువా, పూలమాల, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. అనంతరం తమ సమస్యలతో కూడిన వినతిని అందించారు. ఒప్పంద అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని వీసీ హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భూమయ్య, ఎస్ఎన్.అర్జున్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, పర్వతాలు, ప్రభాకర్‌రెడ్డి, మాధురీమోహన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్జెక్టుపై పట్టు సాధించాలి

మారుతున్న కాలానుగుణంగా సబ్జెక్టుపై పట్టు సాధించాలని పీయూ వీసీ శ్రీనివాస్ అన్నారు. పీయూ పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'పొలిటికల్ సైన్స్ కరిక్యూలమ్ గ్రాడ్యుయేషన్ లెవల్' అంశంపై నిర్వహించనున్న ఒక రోజు అవగాహన సదస్సు బ్రోచర్లు సోమవారం వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి, సదస్సు కన్వీనర్ కుమారస్వామి మాట్లాడుతూ.. అవగాహన కార్యక్రమం డిగ్రీ, పీజీ బోధించే అధ్యాపకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు అధ్యాపకులను సదస్సుకు పంపాలని కోరారు. కార్యక్రమంలో పీయూ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఈడీ విభాగం ఏర్పాటు చేయాలి

ఉమ్మడి జిల్లాలోని బీఈడీ కళాశాలలపై ప్రత్యేక పటిష్ట పర్యవేక్షణకు పాలమూరు యూనివర్సిటీలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని బీఈడీ కళాశాలల యాజమాన్య సంఘం నాయకులు కోరారు. సోమవారం పీయూ వైస్‌ఛాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు వీసీని పూలమాలలు,శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. మహ్మద్, సురేశ్ షబ్బీర్‌అలీ, రాజు, శర్మ, గంగాధర్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ అధికారుల బదిలీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 28: రాష్ట్రవ్యాప్తంగా 70 మంది రెవెన్యూ అధికారులు, 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 46 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అధికారులు ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూ సేకరణ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ముకుందారెడ్డి హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)గా బదిలీ అయ్యారు. వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నగేశ్ మెదక్ అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా, నారాయణపేట అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా పనిచేస్తున్న స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ అశోక్‌కుమార్ భూపాలపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బదిలీ అయ్యారు. గద్వాల ఆర్డీవోగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రామచందర్ నారాయణపేట ఆర్డీవోగా బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్ పీఏ టూ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి జహీరాబాద్ ఆర్డీవోగా, నారాయణపేట ఆర్డీవోగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ మధుమోహన్ వనపర్తి భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, వనపర్తి ఆర్డీవోగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ పద్మావతి నారాయణపేట భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. వనపర్తి ఎల్ఏ ఎస్‌డీసీగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ సీహెచ్.వెంకటేశ్వర్లు భూపాలపల్లి భూసేకరణ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

మంత్రిని కలిసిన గిరిజన నాయకులు

మంత్రి జూపల్లిని కలిసిన గిరిజన నాయకులు

నవాబ్‌పేట, అక్టోబర్ 28: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు సోమవారం ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి సేవాలాల్ ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. యన్మన్‌గండ్ల శివారులోని ప్రభుత్వ భూమిని సేవాలాల్ ఆలయ నిర్మాణానికి కేటాయించాలని గతంలోనే ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రికి వివరించారు. ఆలయ నిర్మాణానికి స్థలంతోపాటు నిధులు కేటాయించాలని మంత్రిని నాయకులు కోరారు. మంత్రిని కలిసిన వారిలో సేవాలాల్ ఉత్సవ కమిటీ మండలాధ్యక్షుడు నీల్యానాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడు సంతోష్‌నాయక్, ప్రధాన కార్యదర్శి మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

- **నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్**

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 28 : పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 6 మిల్లులు పని చేస్తున్నాయని, వాటికి పత్తిని తరలించాలన్నారు. అన్ని మిల్లులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, పత్తి తరలించేందుకు సీసీఐ, ప్రైవేట్ వాహనాలు వేర్వేరుగా ఉండాలన్నారు. మిల్లుల వద్ద మార్కెటింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సివిల్ సప్లై, మార్కెటింగ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ప్రారంభించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి గన్నీ బ్యాగులు సరఫరా చేయాలన్నారు. గన్నీ బ్యాగులపై కోడ్ నెంబర్ రాయాలన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. నవంబర్ 4 నుంచి 17 వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఆయా సమావేశాల్లో ఎస్పీ యోగేశ్ గౌతమ్, ఏడీఏ జాన్‌సుధాకర్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఊట్కూర్, అక్టోబర్ 28: పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. డీఆర్డీఏ సహకారంతో స్థానిక గ్రామ సంఘం ఆధ్వర్యంలో రూ.2లక్షల పెట్టుబడితో ఏర్పాటు చేసిన పెరటి కోళ్ల పెంపకం మదర్ యూనిట్‌ను సోమవారం అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ మొగులప్ప, అడిషనల్ డీఆర్డీఏ అంజయ్య, తాసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయగౌడ్, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యజ్ఞేశ్వర్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం నిర్మల, గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట

మక్తల్, అక్టోబర్ 28: రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. మక్తల్ తాసీల్దార్ పాతనివాస భవనం ఆవరణలో మక్తల్ మహిళా సమాఖ్య అనుసంధానంతో రుద్రసముద్రం ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ను కలెక్టర్ హాజరై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నర్వ, ఊట్కూర్ మండలాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీహరి కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్స్ రిజర్వాయర్లో ముంపునకు గురైన కొత్తగార్లపల్లిలో నేటి వరకు శ్మశానవాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సమక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ గ్రామ శివారులో ప్రభుత్వ స్థలాని గుర్తించాలని తాసీల్దార్, ఎంపీడీవోకు ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో రమేశ్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, కౌన్సిలర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో కోళ్ల పెంపకం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- **కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 28: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార దినం సందర్భంగా కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 91 వినతులు, ఫిర్యాదులను కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు శైలేంద్రకుమార్, మోహన్‌రావు, జిల్లా అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు. సీఎం జీపీ, కలెక్టర్, మండల ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన లేఖలకు వెంటనే రిప్లై ఇవ్వాలని కోరారు. ప్రజావాణికి ఎక్కువగా భూ సమస్యలు, రెండు పడకగదుల ఇండ్లు, భూముల సర్వే, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్ల మంజూరుతోపాటు ఆగిపోయిన పింఛన్లు పునరుద్ధరించాలనే దరఖాస్తులు అందాయి.

సాంఘిక ఆర్థిక సర్వేకు సమాయత్తం కావాలి

నవంబర్ మొదటి వారంలో నిర్వహించనున్న సాంఘిక, ఆర్థిక సర్వేకు జిల్లా యంత్రాంగం సమాయత్తం కావాలని కలెక్టర్ విజేయేందిర బోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేకు సంబంధించి 2వేల మంది సిబ్బంది, ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లుగా అవసరం ఉంటుందన్నారు. ఇందుకు అన్నిశాఖల అధికారులు తమ పరిధిలో మండల స్థాయి వరకు సిబ్బంది వివరాలు వెంటనే అందజేయాలన్నారు. సోమవారం నుంచి జిల్లా నుంచి ఆరుగురు మాస్టర్ ట్రైనర్లకు హైదరాబాదులో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్వేను 10రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సబ్‌సెంటర్లు, పంచాయతీ భవనాల నిర్మాణాలకు సంబంధించిన భూ సమస్య ఉన్న గ్రామాల వివరాలు అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు అందజేయాలని పీఆర్ ఈఈ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి డ్రయర్లు, టార్పాలిన్లు సరిపడా సరఫరా చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శైలేంద్రకుమార్, మోహన్‌రావు, డీఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, డీఏస్‌వో వెంకటేశ్, డీఎం విక్రమ్, డీఏవో వెంకటేశ్, డీటీడీవో ఛత్రునాయక్, పశు సంవర్ధకశాఖ అధికారి మధుసూదన్, డీఐఈవో కౌసర్‌జహాన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

సినీఫక్కీలో నగదు చోరీ

- **మక్తల్ బస్టాండ్‌లో రూ.3.50లక్షలు అపహరణ**

మక్తల్, అక్టోబర్ 28: మక్తల్ బస్టాండ్‌లో సినీఫక్కీలో రూ.3.50లక్షల నగదును చోరీ చేసిన ఘటన సోమవారం మక్తల్ బస్టాండ్‌లో చోటుచేసుకున్నది. మాగనూరు మండలం వడ్వాట్‌కు చెందిన కిరాణాషాపు యజమాని సురేందర్ సోమవారం 8తులాల బంగారం మక్తల్‌లోని నారాయణపేట క్రాస్‌రోడ్డు ఎస్‌బీఐలో తాకట్టు పెట్టి రూ.3.50వేలు గోల్డ్‌లోన్ తీసుకొని బైక్‌పై గ్రామానికి బయలుదేరాడు. మక్తల్ బస్టాండ్‌లో టెంకాయలు తీసుకునేందుకు బైక్‌ను నిలిపి టెంకాయలు కొంటుండగా.. ఇద్దరు వ్యక్తులు సురేందర్ బైక్‌కు తగిలేసినటువంటి సంచిలోంచి నగదును మధ్యాహ్నం 3:30 గంటలకు అందరు చూస్తుండగానే ఎత్తుకెళ్లారు. బ్యాగ్‌లో నుంచి డబ్బులు తీసుకొని వెళ్తున్న వ్యక్తులను గమనించే లోపే బస్టాండ్‌లో కనిపించకుండా పోయారని బాధితుడు వాపోయాడు. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డిని వివరణ కోరగా.. మధ్యాహ్నం చోరీ జరిగిన విషయం వాస్తవమేనని.. దొంగల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

జడ్చర్ల బస్టాండ్‌లో బంగారు నగలు

బాలానగర్(జడ్చర్ల), అక్టోబర్ 28: జడ్చర్ల బస్టాండులో ఆగిఉన్న బస్సులో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళకు సంబంధించిన నగలు, నగదున్న బ్యాగును దొంగలు ఎత్తుకెళ్లారు. జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి కథనం ప్రకారం.. జనగామ జిల్లా సంజయ్‌నగర్‌కు చెందిన ఉపేంద్ర, భర్త ఆంజనేయులుతో కలిసి ఇటీవల కర్నూలులోని కుమార్తె దగ్గరకు వెళ్లి సోమవారం స్వగ్రామానికి బయలుదేరేందుకు కర్నూలులో ఉదయం 10:30 గంటలకు బస్సు ఎక్కారు. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో జడ్చర్లలో డ్రైవర్ బస్సును భోజనానికి నిలిపాడు. ఉపేంద్ర, ఆంజనేయులు కూడా భోజనానికి వెళ్లారు. తిరిగి వచ్చి బస్సులో చూడగా వారిసీట్లో ఉండాల్సిన రెండు బ్యాగులు కనిపించలేదు. బ్యాగులో రెండు తులాల నెక్లెస్, రెండు తులాల నాను, రెండు తులాల నల్లపూసల దండ, రెండు తులాల పుస్తెలతాడు, ఏడు గ్రాముల ఉంగరం, కొంత నగదు ఉన్నాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

గండీడ్, అక్టోబర్ 28: చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని వెన్నాచేడ్‌లో చోటు చేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మన్సూర్‌పల్లి ఆంజనేయులు గౌడ్ ఆదివారం వెన్నాచేడ్ పెద్ద చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోవడంతో సోమవారం శవమై తేలాడు. గుర్తించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీజీపీని కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే

జడ్చర్ల, అక్టోబర్ 28: పట్టణంలో పెరుగుతున్న అవసరాను దృష్టిలో ఉంచుకొని జడ్చర్లకు అదనపు పోలీసు సిబ్బందిని మంజూరు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోమవారం డీజీపీ జితేందర్‌ను కలిసి కోరారు. జడ్చర్ల పట్టణంలో ప్రస్తుతం స్థానిక, స్థానికేతరుల జనాభా 1.25లక్షలకు చేరిందని దాంతోపాటు జడ్చర్లకు ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 30వేలకు పైగా మంది పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. జడ్చర్ల మండల జనాభా కూడా లక్ష దాంటిదన్నారు. జడ్చర్ల మీదుగా 44వ జాతీయ రహదారి, 167వ జాతీయ రహదారులు వెళ్తున్నాయని, అదే విధంగా జడ్చర్లలో రైల్వే ద్వారా పెద్దసంఖ్యలో ఎగుమతి, దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయని డీజీపీకి వివరించారు. ఈ కారణంగానే జడ్చర్లలో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్‌పై పనిభారం పెరుగుతోందన్నారు. దీనివల్ల సమస్యలు పరిష్కరించడంలో ఇబ్బందులు పెరుగుతున్నామయని తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా డీజీపీ స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శ

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 28: అడ్డాకుల మండలంలోని శాఖాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు రాజగోపాల్‌రెడ్డిని సోమవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని గ్రామానికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో బాలానగర్ వద్ద మాజీ ఎమ్మెల్యే కలిసి రాజగోపాల్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

రైతుబంధును ఖాతాల్లో జమచేయాలి

- **తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 28: ఎకరానికి రూ.15వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుపర్చాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ విజయేందిరబోయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భీమయ్య, అల్వాల్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, చెన్నయ్య, ఎం.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి

నారాయణపేట, అక్టోబర్ 28 : రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులు పండించిన అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని భగత్‌సింగ్ భవనంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నర్సిములు, బాలకృష్ణ, నారాయణ, బాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో సమస్యల పరిష్కారం

- **సీనియర్ సివిల్ జడ్జి ఇందిర**

దేవరకద్ర, అక్టోబర్ 28: లోక్ అదాలత్‌లోనే సమస్యలు పరిష్కారమవుతాయని సీనియర్ సివిల్ జడ్జి ఇందిర పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ రంగానికి సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రైతులకు భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు, పరిష్కారాలు, సాగుభూమిలో బోర్లు వేసుకునేముందు తీసుకోవాల్సిన అనుమతులు, సాధారణ సమస్యలను అడిగి రైతుల సందేహాలను తీర్చారు. అనంతరం అంశాలపై రైతులకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రతలపై వివరించారు. కార్యక్రమంలో డీఏవో యశ్వంత్‌రావు, ఏవో రాజేంద్ర అగర్వాల్, ఎస్సై నాగన్న, ఏఈవోలు, రైతులు తదితలు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద పక్కా తనిఖీలు

నారాయణపేట, అక్టోబర్ 28 : వానకాలం కొనుగోళ్లలో భాగంగా పక్క రాష్ర్టాల నుంచి ధాన్యం రాకపోకలు నివారించేందుకు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. జిలాల్‌పూర్, కాన్‌కుర్తి, చేగుంట, కృష్ణ బ్రిడ్జి, సమస్తాపూర్, ఉజ్జెల్లి ప్రాంతాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులతో పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేశామన్నారు. కర్ణాటక నుంచి అక్రమంగా ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులు తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణికి 2 ఫిర్యాదులు..

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 2 ఫిర్యాదులు వచ్చాయి. బాధితులతో నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ వారి సమస్యలు తెలుసుకున్నారు.

మహిళ మృతిపై కేసు నమోదు

మూసాపేట, అక్టోబర్ 28: ఆత్మహత్యా యత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మహిళ మృతిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వేములకు చెందిన శివమ్మ (45) కుమారుడికి పసిరికలు కావడంతో 24వ తేదీన గోపాల్‌పేటకు వెళ్లి బస్సులలో తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో సెల్‌ఫోన్ తస్కరించారు. ఈ విషయంపై భర్త ఆంజనేయులు మందలించడంతో మానస్తాపానికి గురై శివమ్మ 26వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మృతిచెందడంతో సోమవారం మృతురాలి అన్న వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Govindahalli Village కి చెందిన Sanda Shiva S/o Sanda Anjaneyulu, aged 32 years, Occ: Business, R/o H.No. 3-34, Govindahalli Village, Madanapur Mandal, Wanaparthy Dist.- **Applicant / Borrower,** Sanda Maneesha W/o Sanda Shiva, aged 26 years, Occ: House hold R/o H.No.34, Govindahalli Viallage, Madanapur Mandal, Wanaparthy Dist. **Co.Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of house Plot no.51, extent of 133.33 Sq.yards, Sy.No.606/A, 607/A, 606/AA, 607/AA, block No.24, situated within the limits of Kothakota town, Wanaparthy Dist.

హద్దులు : East : Plot No.52, **West:** 20 ft. Road, **North:** Plot No.50, **South:** Land of others.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Smt. Myadari Anjamma @ G. Anjamma W/o Late G.Govardhan, aged 56 years, Occ: House hold R/o H.No.3-13-48/B, Yerramannugutta, Veerannapet, Mahabubnagar Dist.- **Applicant / Borrower,** Myadari Shashidhar @ G. Shashidhar S/o Late G. Govardhan, aged 30 years, Occ: Pvt. Employee R/o H.No.3-13-48/B, Yerramannugutta, Veerannapet, Mahabubnagar Dist. **Co.Applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు: All that the part and parcel of Plot an extent of 150 Sq.yards, in Sy.No.914/A, ward No.13, block No.13, situated within the limits of Yerramannugutta, Veerannapet, Mahabubnagar.

హద్దులు : East : 1.6 ft. Sheri, **West:** 15 ft. road, **North:** Plot of N. Anuradha, **South:** 3ft. Sheri

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బీఆర్ఎస్ నేతకు సన్మానం

వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

ధన్వాడ, అక్టోబర్ 28 : మండలంలోని మందిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుప్పుడా వెంకటరెడ్డి నారాయణపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. ఈయనను సోమవారం రాత్రి మందిపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.

'కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర'

ధన్వాడ, అక్టోబర్ 28 : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. సమస్యలపై పోరాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు రేవ్ పార్టీ పేరుతో కుట్రలు చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, ఇర్ఫాన్, నర్సింహారెడ్డి, మేకల నర్సింహులు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతుభరోసా, రుణమాఫీ చేసే దమ్ములేక ఇంట్లో చిన్నపాటి దావత్‌ను ఏర్పాటు చేసుకుంటే డ్రగ్స్ వాడారని, రేవ్ పార్టీ జరిగినట్లు కుట్రలు చేయడం తగదన్నారు.

అధికారుల పనితీరుతోనే గుర్తింపు

భూత్పూర్, అక్టోబర్ 28: అధికారులకు పనితీరే గుర్తింపు తెస్తుందని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా విధులను నిర్వహించిన సురేందర్‌రెడ్డి హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్‌తోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు ప్రజలు గుర్తించుకునే పనులను చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌గౌడ్, అశోక్, కాంగ్రెస్ నాయకులు విజయ్, మశ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామ్మోహన్

ధన్వాడ, అక్టోబర్ 28 : ధన్వాడకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జేజే రామ్మోహన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సోమవారం ఎన్నికయ్యారు. ఈయన ఎన్నికపై మాజీ వైస్ ఎంపీపీలు రామచంద్రయ్య, ఉదయభాను, మాజీ ఎంపీటీసీలు ఉమేశ్ కుమార్, గోవర్ధన్‌గౌడ్, మాధవి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొండారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్ గౌడ్, టైలర్ శ్రీనివాస్ గౌడ్, శివారెడ్డి, దళిత నాయకుడు వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు.

విద్యా వ్యవస్థ బలోపేతమే ధ్యేయం

- **మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మక్తల్, అక్టోబర్ 28: రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని ఎర్నాగన్‌పల్లిలో ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ, వైద్యం బాగుండాలనే లక్ష్యంతో సీఎం పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో విద్యార్థులు చదివితే భవిష్యత్‌లో ఎంతో ముందుకొస్తారని, గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని కోరారు. అలాగే జక్లేర్‌లో సోమవారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులు, జీవాలకు ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటి వ్యాధి టీకా పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో అనిల్‌గౌడ్, రవీందర్, నర్సిరెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలి

జడ్చర్ల, అక్టోబర్ 28: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల్లో విలీనం చేసిన గ్రామ పంచాయతీ కార్మికులందరినీ మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కార్మికులు హైదరాబాద్‌లోని మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ సీడీఎంఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. జీపీల నుంచి మున్సిపాలిటీలకు వచ్చిన కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించి మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న రూ.16,600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008345353.

MBNR-NT-98842

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉద్యోగుల పెండింగ్ డీఏలు, పీఆర్సీ ప్రకటించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 28: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. నవంబర్ 23న చలో ఇందిరాపార్క్ 'ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష' పేరుతో చేపట్టిన దశలవారీ నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ అర్బన్ తాసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణాకర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, అర్బన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఊట్కూర్, అక్టోబర్ 28: ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తాసీల్దార్ రవిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండలాధ్యక్షుడు కృష్ణ, జిల్లా కోశాధికారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. నవంబర్ 23న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్ మండలంలో..

మాగనూరు, అక్టోబర్ 28: పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని సోమవారం ఇన్‌చార్జి తాసీల్దార్ సురేశ్ కుమార్‌కు తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మాగ్రహ దీక్షలో భాగంగా మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండలాధ్యక్షులు బాబుల్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో తపస్ నాయకులు పాల్గొన్నారు.

అర్బన్ తాసీల్దార్కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, అక్టోబర్ 28 : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తపస్ ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ జయరాములుకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, అక్టోబర్ 28 : పెండింగ్‌లో ఉన్న డీఏతోపాటు పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలని సోమవారం తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తాసీల్దార్ జమీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు సురేశ్ మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ నాయకులు శివశంకర్, రమేశ్, మల్లేశ్, సురేశ్, నటరాజ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.